

# ధర్మభిక్షం

## మాట • ముచ్చట

# ధర్మభిక్షం

(మాట - ముచ్చట)

కాన్సెప్ట్-సేకర్త-సంపాదకత్వం

కొంపెల్లి వెంకట్ గౌడ్

ప్రచురణ

గౌడ్ చరిత్ర అధ్యయన కేంద్రం

హైదరాబాద్

# యిదొక వరస


జీవితం వొక మహా సముద్రం

నా వంటి ఎందరికో ఆదర్శప్రాయం

ఇది ప్రజా ఉద్యమం, ప్రజా కదలిక, ప్రజా తిరుగుబాటు 11

డాలర్ బజార్ అని పిలిచేది 12

ఏజెంటు సైనికులు కారు మనవాళ్లు 13

అత్రాబ్ బల్దా 14

గ్రామాలను రక్షించింది మహిళలే 15

ఖాసీంరజ్వీ పరారు అయిండు 16

ఐయామ్ ది ఫస్ట్ లీడర్ ఆఫ్ స్టూడెంటు మూవ్‌మెంట్ 18

విద్యార్థులు అంటే ది సన్స్ ఆఫ్ ది బిగ్ పీపుల్ 19

మొదటి టార్చర్ నేను పోలీసులతోటి 20

డేంజరస్ ఖైదీలల్లో నేను మొదటి వాణ్ని 21

ఆదిమ కాలపు నాడు అన్నం 23

మా నాయన బొమ్మగాని ముత్తిలింగయ్య 25

దురాజ్‌పల్లి గుట్ట 26

నాకు స్వయంకృతమే బలం 27

హిస్టారికల్ టర్నింగ్ పాయింట్ 29

చరిత్రలో భాగంగా వుండిపోయాను 30

అపక్వాహారంతోటి కాలం గడిపిన 31

నాది యాంటీ ఫ్యూడల్, యాంటీ గవర్నమెంట్ ఆటిట్యూడ్ 33

నా జీవితమే చరిత్ర 35

ఒక పెద్ద రాజకీయ వేత్త జీవితానికి ట్రబుల్స్ కూడా వుంటాయ్ 37

ఐయామ్ ది పీపుల్స్ మ్యాన్ 38

బట్ ధర్మభిక్షం నోస్ ద పీపుల్ అండ్ ది పీపుల్ నో ది లీడర్ 39

సాగర్ - శ్రీశైలం ప్రాజెక్ట్ 41

తెలంగాణ రాజకీయ వాతావరణంలోనే కొత్త మలుపు 49
శాబటేజ్ చేసిండ్రని అనలేను కానీ డైవర్ట్ చేసిండ్రు 50
విద్యార్థి లైఫ్ అంటే స్ట్రగుల్ 52
నేను సమాజాన్నే స్టడీ చేసిన 54
ఖిచ్చాబ్ అని పిలిచేది 57
ప్రపంచమంతా గగ్గోలుమన్నారు 58
ప్రజా ఉద్యమాలు ఎల్లప్పుడూ వుంటాయి 60
వాళ్లలో లీనం గావాలె, వాళ్లను అర్థం చేసుకోవాలె 61
మార్క్సిస్ట్ ఫిలాసఫీ సైంటిఫిక్‌గ తోచింది 63
ఖాదీబోర్డు అంటే దొరల జేబు సంస్థ 65
పరిశ్రమగా డవలప్ చేయాలె 66
సర్వాయి పాపన్న చేసిండంటే 68
మార్పుకు మెటీరియలైజ్ చేయాలె 69
హెల్దీ మదర్ 71
హైస్కూలు-టీచింగ్ మెథడ్స్ 72
ఈ జనం నా వల్ల కదిలిండ్రు 73
నా జీవితమంతా పండగ 75
గయా ధర్మభిక్షము కహీ భేరీ కర్నే కేలియే 77
శాక్రిఫైజ్ చాలా ఉంది నల్లగొండ జిల్లాది 78
నేనప్పుడు అన్‌క్వెచ్చన్డ్ లీడర్నిరా నాయనా 79
పైల్వాన్ బనో అఖాడే ఖోలో 81
సోషలిస్టు సమాజం కొరకు పరిమితం కావాల 82
ఐ యామ్ ది డీపెస్ట్ మ్యాన్ ఆఫ్ ది కమ్యూనిస్ట్ మూవ్‌మెంట్ 83
అన్ని రాజకీయ పార్టీల నాయకుల్లాగ రిజిడ్‌గ లేను 85
అన్ని థాట్స్ హ్యూమన్ బీయింగ్‌కు అవసరం 87
ఇది నేచురల్ క్రియేషన్ 88
బోయ్స్ ఆర్ యాక్టివ్ పేరెంట్స్ ఆర్ యిన్‌యాక్టివ్ 90

ధర్మబిక్షం పైసల్ లేకుంట గూడ బస్సులెక్కుతడు 92
రివోల్టెడ్ యూత్ సెక్షన్ వియ్ బిలాంగ్ 93
మన కుల గురువు వచ్చిండురో 94
వాళ్లు ప్రజలు కారా? అని అన్న 96
దేవతలు ఆ వర్కర్స్ 97
వారి హృదయాల్లో నా పేరు వుంది 99
హర్కత్ మే బర్కత్ హై 101
ఈ మాట ఇన్స్పైరేషన్ కొరకు చెప్పిన 102
ఆ దినాల్లో నేనంటే ఆల్ సెక్షన్స్ లైక్ జేసేది 103
నా మైండ్ పలిగిపోయింది 105
బొమ్మగాని ధర్మభిక్షం 106
అనుబంధం 108
చారిత్రక సందర్భం 118
ప్రజల మనిషి జీవన చిత్రాలు 120

# ఆ జీవితం వొక మహా సముద్రం

మనకు తెలిసి లిఖించని మన చరిత్ర ధర్మభిక్షం గారి జీవితం. అణగారిన జాతిలోంచి వుద్భవించిన తెలంగాణలో మొట్టమొదటి విద్యార్థి నాయకుడు, మాస్ డ్రిల్, హాకీటీం కెప్టెన్, ఆర్యసమాజ్ సారథి, ఆంధ్రమహాసభ ఆర్గనైజర్, తెలంగాణ సాయుధపోరాట యోధుడు, సాయుధ పోరాటకాలంలో అత్యంత కఠినమైన జైలుజీవితం అనుభవించిన ధైర్యశాలి, కల్లుగీత వుద్యమ పితామహుడు, నల్లగొండ జిల్లాలో మొదటి విద్యార్థి హాస్టల్ స్థాపకుడు, ట్రేడ్ యూనియన్ వుద్యమకారుడు, 1952లో జైల్లోవుండి ఎమ్మెల్యేగా (పిడిఎఫ్) గెలిచిన ప్రజానాయకుడు, హిందూ-ముస్లిం ఐక్యతకోసం నిలిచిన నాయకుడు, తెలుగు, ఉర్దూ, యింగ్లిష్ భాషలలో మంచి ప్రవేశం, 3సార్లు ఎమ్మెల్యే, 2సార్లు ఎంపి. ఎంతమందికి తెలుసు యింత అద్భుతమైన ప్రజా నాయకుడి జీవితం గురించి? యీ మహానుభావుడి పేరు తెలుసు కానీ తారీఖులు, ధస్తావేజులు(చరిత్ర) ఎందుకు లేవు?

నా జీవితమే చరిత్ర, నా జీవితమంతా పండగ, నాపేరు యీ మట్టిలో, ప్రజాహృదయాల్లో లిఖించబడి వుంది అని గర్వంగా చాటుకునే ధైర్యం యీనాటి రాజకీయ నాయకుల్లో ఎంతమందికి వుంది?

కేవలం ప్రజాహక్కుల సాధనకోసం తన జీవితాన్నే త్యాగం చేసిన అరుదైన మహామనిషి. ప్రస్తుతం మీ చేతిలో వున్న యీ పుస్తకం ధర్మభిక్షం గారి జీవితం, అనుభవాలు అనే మహాసముద్రంలో పయనించండానికి రూట్మ్యాప్ మాత్రమే. యిది ప్రతివొక్క చరిత్ర పరిశోధకునికి వుపయోగపడుతుందని ఆశిస్తున్నాను. ధర్మభిక్షం గారి జీవితానుభవాలను పూర్తిగా వారి మాటల్లోనే రికార్డ్ చేయడం జరిగింది. అందుకే యీ పుస్తకం అసాధారణ ప్రయోగం, సాహసం మాత్రమే నిజానికి ఈ పుస్తకంలో చోటుచేసుకున్న ప్రతి శీర్శిక (సబ్టైటిల్) మీద వొక గ్రంథం రాయవొచ్చు. అంతలోతైన, విస్తృతమైన జీవితం ధర్మభిక్షం గారిది.

ఈ పుస్తకంలో కొన్నిచోట్ల వున్నతస్థాయి వ్యక్తులు మేధావులు,స్నేహితులు, సన్నిహితుల గురించి గుర్తుచేసుకున్నప్పుడు "వాడు" అనే మాట పలికారు. యిది ప్రేమతో, వాత్సల్యంతో అన్నదే తప్ప భాషాపరంగా కించపరచడమో, తక్కువచేసి మాట్లాడటమో కాదని గమనించ ప్రార్థన. అందువల్లనే ధర్మభిక్షం గారి వ్యక్తీకరణలోని భాషా సౌందర్య స్పర్శని యథాతథంగా వుంచడం జరిగింది

మహాసముద్రం వంటి ధర్మభిక్షం గారి జీవితాన్ని దూరంగా వీక్షించిన ఫీలింగ్ కలగవొచ్చు పాఠకులకు. కానీ యీ తొమ్మిది పదుల మహానాయకుడి చరిత్రను మన పడిగట్టు నమూనాలతో అంచనా వేయడం అసాధ్యం. ప్రజాసమస్యల సాధనకోసం జనంలో మమేకమై పయనించి, ఎక్కడా, ఏదీ తనకోసం రికార్డ్ చేసుకోలేదు, దాచుకోలేదు. అంత తీరికా ఆయనకు లేదు. యింతకంటే మెరుగైన, పూర్తి చరిత్రను(డేట్స్‌తో) అందించడానికి యిది తొలి ప్రయత్నంగా భావించాలని కోరుతున్నాను

ఉద్యమ పితామహుడు, గౌడ్‌జాతి మార్గదర్శకుడు ధర్మభిక్షం గారి జీవితచరిత్రని రికార్డు చేయడానికి సంకల్పించినప్పుడు సోమగాని విద్యాసాగర్ గౌడ్ ఇచ్చిన స్ఫూర్తి, సహకారం యీ చరిత్ర రచనలో మరువలేనిది. ఆయనే కనుక నాకు అండగా నిలువకపోతే ఈ బృహత్‌కార్యం బయటికి వచ్చేదే కాదు. ప్రతిక్షణం నన్ను వెన్నంటి వుంటూ విలువైన సూచనలూ, మనోస్థైర్యాన్ని అందిస్తూ, ముందుకు సాగటానికి ఎల్లప్పుడూ అండగా నిలిచారు. ధర్మభిక్షంగారి చరిత్ర ఈ రోజు ప్రజలకు కొంతమేరకైనా అందించబోతున్నా నంటే నా కృషిలో ప్రత్యేక స్థానం సోమగాని విద్యాసాగర్ గౌడ్‌కే దక్కుతుంది.

అత్యంత అత్యవసరమైన సమయంలో టెక్నికల్‌గా నా ఉద్యమ స్ఫూర్తిని గ్రహించి సహకరించిన మరొక వ్యక్తి ఆర్. కృష్ణయ్య

నా ప్రతి కార్యక్రమానికి మనోధైర్యాన్నిస్తూ, సహకరిస్తున్న వర్దెల్లి మురళి గౌడ్ (ఎడిటర్ సాక్షి), ఆపద్బాంధవుడు కడెంపల్లి సుధాకర్ గౌడ్ (యూనిసెఫ్) డా॥ అంబటి సురేంద్రరాజు

బొమ్మగాని ప్రభాకర్, కెవిఎల్, బి.కిరణ్, వర్దెల్లి కృష్ణ, కార్తీక్ గౌడ్, సురబి చంద్రశేఖర్‌గౌడ్

ధర్మభిక్షం గారి చరిత్ర రికార్డింగ్ సంప్రదించినప్పుడు ఎలాంటి ప్రశ్నలు వేయకుండా మనస్ఫూర్తిగా వీడియో రికార్డింగ్‌కు సహకరించిన పుల్లెంల వెంకట నారాయణ గౌడ్

నా ప్రతి ఆలోచనలో భాగమై, అతి క్లిష్టమైన అక్షరీకరణ, లే అవుట్ చేసి ఈ గ్రంథం ప్రారంభం నుంచి పుస్తక రూపంలో రావటానికి ప్రధాన భూమిక పోషించిన రాంపల్లి మహలక్ష్మి గారు

ప్రియమిత్రులు, ఈ చరిత్ర సేకరణలో భాగమై ప్రత్యక్షంగా పాల్గొన్న చంద్ర పొన్నాల.

తెలంగాణ వీరులచరిత్ర పరిశోధన కోసం ఎల్లప్పుడూ మీ అండగా వుంటానన్న వేనేపల్లి పాండురంగారావు (మట్టి మనిషి, అలగడప)

గత పదిహేను ఏళ్లుగా నా ప్రతి పనికి వెన్నుదన్నుగా వుంటున్న 'గోసంగి' మిత్రుడు ఎ. దుర్గాప్రసాద్.

ఉప్పునూతల పురుషోత్తంరెడ్డి, మద్దెల రమేష్‌బాబు గౌడ్, తిప్పర్తి యాదయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు

గౌడ్‌జాతికి మూలం కల్లుగీత. యీ చారిత్రక వాస్తవాన్ని గౌరవించి, 'కల్లుపాట'ఆడియో కు వెన్నుదన్నుగా నిలిచిన, నల్లగొండ గౌడ్‌హాస్టల్ నిర్మాణ సారథి సోమగాని శంకర్‌గౌడ్, వీరి మిత్రబృందం బైరగోని రాజయ్య గౌడ్, మాదగోని శ్రీనివాస్‌గౌడ్, సురిగి మారయ్య గౌడ్, తండు సైదులు గౌడ్, పానగంటి వెంకన్నగౌడ్, గుండగోని జయశంకర్‌గౌడ్,

కానుకుంట జంగంరావుగౌడ్, బి.సాయిరాం గౌడ్, చింతల వజ్రం గౌడ్, విరసనోళ్ల శ్రీనివాస్‌గౌడ్ (టిజివో), కనకమామిడి స్వామిగౌడ్ (టిఎన్‌జివో), అమగాని చంద్రయ్య గౌడ్, మాదు సత్యం గౌడ్, (టిపిఎస్ఇఎ అధ్యక్షుడు)

ఈ చరిత్ర వెంట నడిచిన నా మిత్రులు దివాకరుని కృష్ణమోహన శర్మ, వెంకట్‌రెడ్డి ( రైల్వే), సంజీవ్‌కుమార్ (సాఫ్ట్‌వేర్) టి. వెంకటేశ్వరాచారి, మద్ది శ్రీధర్, జాజుల శ్రీనివాస్‌గౌడ్, గోపగోని ఆనంద్‌గౌడ్, గుర్రం సీతారాములు, జాజుల భాస్కర్ గౌడ్, అశోక్ గౌడ్, (సిటీ గ్రాఫిక్స్), చలంగౌడ్, ఇంజనీర్ (కీర్తన, డిజిటల్ స్టూడియో)

వీడియో రికార్డింగ్‌కు టెక్నికల్‌గా సహకరించిన కృష్ణారావు, శ్రీనివాస్‌గౌడ్(సాక్షి), జాజుల రవిగౌడ్ (ఫోటోగ్రాఫర్),

పామర్తి శంకర్‌గౌడ్ (కార్టూనిస్ట్ సాక్షి), రమణజీవీ.

జానారెడ్డి(ధర్మభిక్షం గారి డ్రైవర్, అసిస్టెంట్), అబ్దుల్ ఖాదర్, పుల్లయ్యాచారి

ఈ గ్రంథానికి కవర్‌పేజీ రూపకల్పన చేసిన జోశ్యభట్ల సుజిత్ కుమార్.

అందరికీ వందనాలు

- కొంపెల్లి వెంకట్ గౌడ్

# ఇది ప్రజా ఉద్యమం, ప్రజా కదలిక, ప్రజా తిరుగుబాటు

ఆంధ్రమహాసభ పేరుతోటి ఉద్యమాలు సాంస్కృతిక, సాంఘిక సంస్కరణల కొరకు మాత్రమే ఆరంభమైనవి. కార్యకర్తలతో అప్పుడు అన్ని వర్గాలు కలిసే వున్నాయి ఆంధ్రమహాసభలో. బూర్గుల రామకృష్టారావు అటువంటి వాళ్లంతా కూడా ఆంధ్రమహాసభ నాయకత్వంలో ఉన్నారు. రైతాంగ సమస్యలను కౌలుదారీ, నిర్భంధ కౌలుదారీ సిస్టమ్‌ను అమలు జరపటంలో భూస్వాములు, దేశ్‌ముఖ్‌లు నిర్భంధాలకు గురిఅవుతున్న నిర్భంధాలు చేసి ప్రారంభించిన కారణంగానే గ్రామాల్లో కార్యకర్తలు ప్రవేశించకుండా నిరోధించడం, గూండాలతోటి వాళ్లను హింసించటం, ఇవన్నీ దౌర్జన్యాలు పాలక వర్గం ప్రోత్సాహంతోటి దాడులు మొదలైనవి. వాటిని తట్టుకొనేటందుకే వీరులు ఎదురు నిలవటానికి శక్తి సంపాదించుటకే వీళ్లు తీవ్రమైన నిర్భంధ వ్యతిరేకమైన ఉద్యమాలు కొనసాగించారు. మొదలే ఆయుధాలు పట్టలేదు. సభలు జరపటం, జనంమీద జనాన్ని కదిలించడం, ప్రదర్శనలు చేయటం, దౌర్జన్యాలు జరిగినా, విస్నూరు రామచంద్రారెడ్డి, కడారి రామచంద్రారెడ్డి అలాంటి భూస్వాములు ప్రత్యేకంగా ఈ ఉద్యమాలకు వ్యతిరేకంగా గూండాలను ప్రయోగించి గ్రామాలకు కార్యకర్తలను ప్రవేశించకుండా నిరోధించే తరుణంలో ప్రతిఘటనా కార్యక్రమంలో భాగంగా ఆయుధాలు పట్టుకున్నారు. అంతేకాని ప్రత్యేకంగా ఆయుధాలతోటి పోరాడాలనే వుద్దేశం ప్రజానీకానికి లేదు. ఇది ప్రజా ఉద్యమం, ప్రజా కదలిక, ప్రజా తిరుగుబాటు. దాంట్లో భాగమే సాయుధ పోరాటం, రజాకార్లను తయారు చేసి నిజాం సర్కారు రజాకార్లను గ్రామాలమీద దాడి చేసేటందుకు వాహనాలిచ్చి ఆయుధాలిచ్చి పంపుతున్న సందర్భంలో ప్రతిఘటనా సందర్భంలో మాత్రమే ఆయుధాలు పట్టింర్రు ప్రజలు. దాన్ని అధిగమించింర్రు ప్రజలు, గ్రామ రాజ్యాలు ఏర్పాటు చేసింర్రు. గ్రామ తీర్పులు, పంచాయితీలో పరిష్కారం భూమి పంచడాలు ఇవన్నీ కూడా ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే ఆరంభించబడినవి. అప్పుడు నిజాం సర్కారు రజాకార్లనే తమ సైనికులుగా ముస్లిం జాతినంతా కూడా కమ్యూనిస్టుపార్టీ ఉద్యమాలకు, ఆంధ్రమహాసభ ఉద్యమాలకు వ్యతిరేకంగా వాటిని అణిచేటందుకు దాడులు మొదలుపెట్టిన తరుణంలో ఆయుధాలతోటి ప్రతిఘటనా కార్యక్రమము మొదలైంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/kbook.php?id=719